# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY





డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ **కోనసీమ** జిల్లా వార్తలు

గురువారం 26 డిసెంబరు 2024 | 5




అమలాపురంలోని ఓ చర్చిలో శాంతాక్లాజ్ సందడి

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మత ప్రబోధకులు క్రీస్తు సందేశాన్ని వివరించారు. అమలాపురంలోని పలు చర్చిలు ప్రత్యేక అలంకరణతో ఆకట్టుకున్నాయి..

వార్తలు 8లో



అమలాపురం లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



అప్పుడు గతుకులతో అధ్వానంగా ఉన్న రోడ్డు

## కూటమి వచ్చింది.. కష్టం తీర్చింది..

ఆలమూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఆలమూరు మండలం జొన్నాడ-మండపేట రోడ్డులో ప్రయాణం అంటేనే నరకంగా భావించే వారు వాహనదారులు.. వర్షం వస్తే మోకాల్లోతు నీటితో అర గజానికి ఓ గుంతతో ఎంత దారుణంగా ఉండకూడదో అంత దారుణంగా ఉండేది.. అయితే ఇదంతా గత వైసీపీ ప్రభుత్వంలో.. ఇప్పుడు ఆ రోడ్డు రూపురేఖలే మారిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రోడ్డుకు మహర్దశ పట్టింది. రోడ్డు రిపేర్లకు నిధులు మంజూరు కావడంతో యుద్ధప్రాతిపదికన పనులు జరిగాయి. ఇప్పుడు రోడ్డు బాగుపడడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఇప్పుడు రిపేర్లు పూర్తయి అందుబాటులోకి వచ్చిన రోడ్డు

## త్వరలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

### డీఈవో షేక్ సలీంబాషా



అమలాపురం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచి పరిశోధనా శక్తిని పెంపొందించడంతో పాటు వారిని ప్రోత్సహించే లక్ష్యంతో త్వరలోనే జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా తెలిపారు. ఈ నెల 29వ తేదీలోగా మండలస్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు పూర్తి చేయాలని బుధవారం ఆదేశించారు. సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టి ఉత్తమ ఆవిష్కరణలు చేసేలా పాఠశాల స్థాయి నుంచే ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతికత, ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సమాచార రంగం, సేంద్రియ వ్యవసాయం, విపత్తుల నిర్వహణ, వ్యర్థాలు-వనరుల నిర్వహణ వంటి ప్రాజెక్టులను తయారు చేయాలని డీఈవో సూచించారు. ప్రతీ పాఠశాల నుంచి ఏదో ఒక ప్రాజెక్టును తయారు చేసి జిల్లాస్థాయి ప్రదర్శనలో ఉంచాలన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేశామన్నారు. ఇందుకోసం ప్రతీ మండలానికి ఒక నోడల్ హెచ్ఎంను ఎంపిక చేశామన్నారు. ప్రదర్శన నిర్వహణ, వేదికల ఏర్పాటు, తదితర వివరాలను ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా సైన్స్ అధికారికి తెలియచేయాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి మండల విద్యాశాఖాధికారులను సమన్వయం చేసుకుంటూ మండలస్థాయి ప్రదర్శనలు పూర్తి చేయాలన్నారు. సందేహాల నివృత్తి కోసం జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, సెల్ 9640188525 ను సంప్రదించాలన్నారు.

## సంప్రదాయబద్ధంగా ప్రభల ఉత్సవాన్ని జరిపించాలి

### ఉత్సవ కమిటీ సమావేశం



మాట్లాడుతున్న కమిటీ నిర్వాహకులు

అమలాపురం రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా కనుమ రోజున మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో నిర్వహించే ప్రభల తీర్థాన్ని సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు సూచించారు. అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి శ్యామలాంబ సమేత శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి ఆలయంలో 11 ప్రభల ఉత్సవ కమిటీ సమావేశం శ్రీపాద వెంకటరమణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఉత్సవంలో ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా ఆయా గ్రామాల పెద్దలు జాగ్రత్తలు వహించాలన్నారు. ఏకాదశ రుద్రుల ఆలయాలకు భక్తులు అధికంగా వస్తున్న దృష్ట్యా జగ్గన్నతోటలో జరిగే ప్రభల ఉత్సవానికి అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేసే విధంగా జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతిపత్రాన్ని అందచేయాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, చిటావఝుల సూర్యారావు, ముదునూరి చంటిరాజు, ఎం.ఎం.శెట్టి, బులుసు సుబ్రహ్మణ్య వ్యాఘ్రశ్రీనివాస్, కట్టా సుబ్రహ్మణ్యం, పుల్లేటికుర్తి సత్తిబాబు, మట్టపర్తి రెడ్డమ్మ, జె.సాయిరాం, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్‌ను ఢీకొన్న కారు

ఒకరి మృతి..మరొకరికి తీవ్రగాయాలు 7లో

# తమ్ముడే.. అధరహో!



పండుగకు వెళ్లాలి ఎలాగైనా.. ఇదీ ప్రతి ఒక్కరి ఆశ.. ఈ ఆశనే కొందరు క్యాష్ చేసుకుంటారు.. ప్రతి ఏడాది ఇంతే.. ఈ ఏడాది జరుగుతున్నది ఇదే.. హైదరాబాద్.. బెంగళూరు.. చెన్నై.. పుణె ఇలా ఏ పెద్ద నగరంలోనైనా గోదావరి జిల్లాల వాళ్లు ఉండకుండా ఉండరు.. వీళ్లంతా కుటుంబంతో కలిసి ప్రతి ఏడాది పండుగకు వస్తారు.. స్వగ్రామాల్లో ఆనందంగా గడిపి వెళ్లిపోతారు.. ప్రస్తుతం అక్కడి నుంచి రావడమే గగనంగా మారింది.. పండుగకు సుమారు మూడు వారాలున్నా ధరలు పెంచేశారు.. రైళ్లు.. బస్‌లు.. విమానాలు.. ఏవి చూసినా అంతే.. అప్పుడే ధరలు అదరగొట్టేస్తున్నాయి..

## పండుగకు ఊరొచ్చేదెలాగో..

- పండుగ బాదుడే..బాదుడు
- బస్సులు,రైళ్ల టిక్కెట్ల ధరలు ఫుల్
- విమాన చార్జీలకు రెక్కలు
- హైదరాబాద్ నుంచి రూ.7,500
- బెంగళూరు నుంచి రూ.8 వేలు
- రోజుకు ఆరు ఇండిగో సర్వీసులు
- అప్పుడే సగానికిపైగా టికెట్లు ఫుల్
- బస్సు చార్జీలు పెంచేశారు
- ఏసీ స్లీపర్ టిక్కెట్లు రూ.3,900
- పిండేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్
- అన్ని ట్రైన్లలోను రిగ్రెట్
- గోదావరివాసులకు పండగ షాక్

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

సంక్రాంతి పండగకు ఊరు రావాలనుకునే వారికి అప్పుడే టికెట్ చార్జీలు షాక్ కొడుతున్నాయి. విమాన టిక్కెట్ల నుంచి బస్సు, రైలు టికెట్లు చుక్కలు చూపిస్తున్నాయి. అడ్డగోలుగా రేట్లు పెంచేసి అప్పుడే ఆయా ట్రావెల్స్ ప్రయాణికుల జేబులు గుల్ల చేసేస్తున్నాయి. దీంతో ఎక్కడెక్కడి నుంచో పండగకు ఊరొద్దామని ఆశపడే వారికి ప్రయాణం ప్రయాసగా మారిపోయింది. ప్రధానంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురంతోపాటు అనేక పట్టణ ప్రాంతాలకు చెందినవారు వ్యాపార, ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో అధికంగా స్థిరపడ్డారు. బెంగళూరు, చెన్నైతోపాటు అనేక ప్రాంతాల్లోను ఉమ్మడి జిల్లా వాసులు వివిధ అవసరాలరీత్యా ఉంటున్నారు. వీరంతా ఎలాగైనా పెద్ద పండగకు ఊరు రావాల్సిందే. అయితే పండగ దగ్గర పడడం, ఇంకా మూడు వారాలు కూడా లేకపోవడంతో సొంతూరుకు రావడానికి టికెట్లు బుక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తే చార్జీలు షాక్ కొట్టేస్తున్నాయి. పండగకు రావడమే కాదు.. తిరుగు ప్రయాణం టిక్కెట్లు సైతం అప్పుడే వేలల్లోకి ఎగబాకి చుక్కలు చూపించేస్తున్నాయి. విమానం, రైలు, బస్సు వేటి ధరలు చూసినా బెంబేలెత్తిస్తున్నాయి.

### ట్రావెల్స్ బాదుడే బాదుడు..

పండగకు కాకినాడ, రాజమహేంద్రవరం, కోనసీమ జిల్లాలకు చెందిన అనేకమంది హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి భారీగా స్వగ్రామాలకు ముందే చేరుకుంటారు. దీంతో అనేక మంది బస్సు టిక్కెట్లకు ప్రయత్నిస్తుంటే చార్జీలు గూబగుయ్‌మనేలా చేస్తున్నాయి. ప్రధానంగా ప్రైవేటు ట్రావెల్స్ అయితే చుక్కలు చూపిస్తున్నాయి. సాధారణ రోజుల్లో ఏసీ స్లీపర్ బస్సు చార్జీలు హైదరాబాద్ నుంచి కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురానికి రూ.1,099 నుంచి రూ.1,100 వరకు ఉండగా పండగా పేరుతో ఏకంగా రూ.3,990 వరకు పిండేస్తున్నాయి. ప్రధానంగా హైదరాబాద్ నుంచి కాకినాడ, రాజమహేంద్రవరానికి సుమారుగా 12కిపైగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు రోజుకు 50కిపైగా సర్వీసులు నడుస్తాయి. పండగకు వీటిని దాదాపు 70 వరకు పెంచాయి. వీటిలో ఇప్పుడు పండగ చార్జీలు రూ.3,200 నుంచి రూ.3,900 వరకు వసూలు చేస్తున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే సాధారణ రోజుల్లో చార్జీలతో పోల్చితే మూడు రెట్లు పెంచేశారు. వాస్తవానికి ఇప్పుడు శీతాకాలం నేపథ్యంలో బస్సుల్లో ఏసీ చార్జీలను తగ్గించాలి. కానీ సంక్రాంతి పండగ పేరుతో అడ్డంగా బాదేస్తున్నాయి. అయితే పండగ దగ్గరపడితే ఈ చార్జీలు రూ.5వేలకుపైగా ఎగబాకినా ఆశ్చర్యపోనవసరంలేదు. మరోపక్క ఈ రూట్లో ఆర్టీసీ బస్సులు నాన్‌ఏసీ కేటగిరీలో రూ.770 వరకు వసూలు చేస్తున్నా చాలావరకు సీట్లు నిండిపోయాయి. ఇదిలా ఉండగా హైదరాబాద్ నుంచి కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలతో పాటు అమలాపురం పట్టణానికి ఆర్టీసీ వచ్చే నెల 9,10,11,12 తేదీల్లో ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వీటిలోనూ చాలావరకు సీట్లు నిండిపోయాయి.

### రైళ్లన్నీ రిగ్రెట్..

హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం, సామర్లకోటకు రోజుకు దాదాపు 17 రైళ్లు నడుస్తుంటాయి. ఎక్కువమంది పండగకు రైళ్లలో రావడానికి ప్రయత్నిస్తారు. కానీ సంక్రాంతి నేపథ్యంలో వీటిలో సీట్లన్నీ నిండిపోవడంతోపాటు ఏకంగా రిగ్రెట్ చూపిస్తోంది. ఎన్ని రైళ్లు రద్దీగా ఉన్నా కొంతకాలం కిందట ప్రవేశపెట్టిన వందే భారత్ రైళ్లలో సీట్లు కొంతవరకు ఎప్పుడూ ఖాళీగా ఉంటాయి. కానీ పండగ రద్దీ నేపథ్యంలో వీటికి కూడా సీట్లు రిగ్రెట్ చూపిస్తున్నాయి. ప్రధానంగా వచ్చే నెల 9 నుంచి అయితే అసలు వెయిటింగ్ లిస్ట్ కాదు కదా అవి కూడా నిండిపోయి రిగ్రెట్ దశకు వచ్చేశాయి. విశాఖ ఏసీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నుంచి గరీబ్‌రథ్, గోదావరి, ఫలక్‌నుమా, జన్మభూమి, గౌతమి, ఈస్ట్‌కోస్ట్, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ పూర్తిగా రద్దీగా మారి రిగ్రెట్ చూపిస్తున్నాయి. దీంతో జనం సొంతూళ్లకు రావడానికి నానా తంటాలు పడాల్సిన పరిస్థితి. విమానాల దగ్గర నుంచి బస్సులు, రైళ్లు ఎక్కడికక్కడ సీట్లన్నీ అప్పుడే ఫుల్ అయిపోయాయి. అటు దగ్గరచేసి తత్కాల్‌లో టికెట్లు తీసుకుందామన్నా బాదుడు మామూలుగా లేదు. దీంతో చాలామందికి దిక్కుతోచడం లేదు.

### ఎగరాలంటే జేబులు గుల్లే..

ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాలకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు ఎక్కువగా జనం వస్తుంటారు. ప్రస్తుతం చాలామంది వేగంగా రావడం కోసం విమానాలపైనే ఆధారపడుతున్నారు. తీరా ఇప్పుడు వీటి చార్జీలు ఆకాశాన్నంటేశాయి. ప్రధానంగా వచ్చే నెల 13 నుంచి భోగి పండగ మొదలు కానుంది. ఈ మేరకు ముందుగానే జనం టిక్కెట్లకు ప్రయత్నిస్తుంటే వేలకు వేలు పిండేస్తున్నారు. ప్రధానంగా హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి ఇండిగో సంస్థ రోజుకు ఆరుకుపైగా సర్వీసులు నడుపుతోంది. సాధారణ రోజుల్లో ఫ్లైట్ టికెట్ ధర రూ.3,999 వరకు ఉంటోంది. కానీ సంక్రాంతి పండగ పేరుతో అప్పుడే ఇండిగో చార్జీలు ఆకాశన్నంటేశాయి. ప్రధానంగా జనవరి 7న హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి ఫ్లైట్ టిక్కెట్ ఒకరికి రూ.4,510 ఉంది. జనవరి 8న రూ.5,350, 9న రూ.6,190, 7న రూ.7,135, 8న రూ.5,350, 9న రూ.6,190, 10న రూ.7,135, 11న రూ.7,765 12న రూ.6,610, 13న రూ.4,510వరకు వసూలు చేస్తోంది. అయితే పండగకు ఇంకా రెండువారాలకుపైగా సమయం ఉండడంతో ఇప్పుడే ఈ ధరలు షాక్ కొడుతుండగా.. సమయం దగ్గర పడేకొద్దీ ఈ చార్జీలు రూ.14 వేలకుపైగా ఎగబాకనున్నాయి. అటు పండగ ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణం అయ్యే వారికి సైతం చార్జీలు దడ పుట్టిస్తున్నాయి. ప్రధానంగా జనవరి 16 నుంచి ఏకంగా అప్పుడే టికెట్ చార్జీలు రూ.9,700కు ఎగబాకేశాయి. వ్యవధి దగ్గరపడే కొద్దీ చార్జీలు రూ.16 వేలకుపైగా ఉండే అవకాశం ఉంది. అటు బెంగళూరు నుంచి రాజమహేంద్రవరం సాధారణ రోజుల్లో ఇండిగో చార్జీలు రూ.3,999 కాగా పండగ పేరుతో అప్పుడే రూ.7,800 వరకు పిండేస్తోంది. ప్రధానంగా ఈ రూట్లో రోజూ నడిచే ఆరు సర్వీసుల్లో వచ్చే జనవరి ఏడవ తేదీన టికెట్ చార్జీ రూ.5,983 కాగా 8న రూ.7,095, 9న రూ.7,020, 10న రూ.8,265, 11న రూ.7,851, 12న రూ.7,851 13వ తేదీన రూ.6,412 వరకు ఉంది.

## ‘సహకార’ ఎన్నికలకు కసరత్తు

### త్రిసభ్య కమిటీకి గ్రీన్‌సిగ్నల్

### కోనసీమ జిల్లాలో 166 సహకార సంఘాలకు కమిటీలు

### జిల్లాలో 498 మంది కూటమి నాయకులకు పదవులు



ఆలమూరు/ఆత్రేయపురం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు త్రిసభ్య కమిటీలు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో కూటమి నాయకులలో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 166 వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉండటంతో వీటిలో ముగ్గురు సభ్యులను నియమించి పాలక వర్గాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో పాలక వర్గాలను దక్కించుకోవడం కోసం నియోజకవర్గ శాసన సభ్యుల వద్దకు ఆశావహులు పరుగులు తీస్తున్నారు. త్రిసభ్య కమిటీ ముగ్గురిలో ఒకరికి అధ్యక్ష పీఠం దక్కనున్నది. దీంతో పదవులు దక్కించుకోవడం కోసం కూటమి నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో సహకార సంఘాల పాలక మండలికి పదవి కాలం ముగియడంతో ఎన్నికలు నిర్వహించకుండా దాదాపు నాలుగేళ్ల పాటు త్రిసభ్య కమిటీలతో కాలక్షేపం చేశారు. అయితే ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొంత సమయం తీసుకుని తదుపరి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించుకోవడంతో ప్రస్తుతం వచ్చే నెల 15 నాటికి త్రిసభ్య కమిటీలను నియమించాలని నిర్ణయం తీసుకుని త్రిసభ్య కమిటీలకు రంగం సిద్ధం చేసింది. దీంతో నియోజకవర్గాలలో ఉన్న సహకార సంఘాలను దక్కించుకోవడం కోసం నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే కూటమి ప్రభుత్వ ఒప్పందాలలో భాగంగా ఏపి సంఘాలు టీడీపీకి జనసేన, బీజేపీలకు కేటాయించాలనే విషయంపై నియోజకవర్గ నాయకులతో జోరుగా మంతనాలు సాగుతున్నాయి. జిల్లాలో 166 సహకార సంఘాలు ఉండటంతో టీడీపీకి వందకు పైగా సంఘాలు, దాదాపు 50 సహకార సంఘాలు జనసేనకు మిగిలిన సంఘాలు బీజేపీకి రానున్నాయి. దీంతో ఆయా పార్టీల నాయకులు ఆయా పదవులను దక్కించుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సంఘాలకు ఎన్నికైన అధ్యక్షులకు జిల్లా సెంట్రల్ బ్యాంక్, డీసీఎంఎస్‌లలో పదవులు రానున్నాయి. అందువల్ల ఈ పదవులను దక్కించుకుని జిల్లాస్థాయి పదవులను పొందవచ్చునని సహకారంపై వాలేందుకు నాయకులు జోరుగా ప్రయత్నాలు ప్రారంభించారు. జిల్లాలోని 166 సహకార సంఘాలలో దాదాపు 500 మందికి పదవులు రానున్నాయి.

## వాలీబాల్‌తో ‘గొల్లవిల్లి’కి జాతీయ స్థాయి గుర్తింపు

### జాతీయ స్థాయి పోటీలకు వేదికగా ఖ్యాతి



ఉప్పలగుప్తం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే క్రీడ వాలీబాల్. ఉప్పలగుప్తం మండలంలో వాలీబాల్ అభిమానులు, క్రీడాకారులే కాదు ఆటను ప్రోత్సహించే నిర్వాహకులకు కూడా కొదవ లేదు. వాలీబాల్ పోటీలు అనగానే మండలంలోని గొల్లవిల్లి హైస్కూల్ క్రీడా ప్రాంగణం గుర్తుకు వస్తుంది. ఇది దేశంలోనే గుర్తింపు పొందింది. నియోజకవర్గ స్థాయిలో ప్రారంభమైన వాలీబాల్ పోటీలు జిల్లాలు, రాష్ట్రం దాటి జాతీయ స్థాయికి చేరాయి. ఎందరో అంతర్జాతీయ క్రీడాకారులు ఇక్కడ తమ ప్రతిభను ప్రదర్శించారు.

### అలా మొదలయ్యింది..

మొట్టమొదటి సారిగా 1988లో యూఎస్ఎస్ఆర్ వాలీబాల్ టోర్నమెంటును నియోజకవర్గ స్థాయిలో గొల్లవిల్లి హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఆ తర్వాత వంద్రు రాజబాబు, అరిగెల నానాజీ నిర్వహణలో అంచలంచెలుగా ఆట రాష్ట్ర స్థాయికి చేరింది. కేవలం వాలీబాల్ ఆటపై మక్కువతో వ్యయప్రయాసలకోర్చి నిర్వాహకులు 15 సంవత్సరాల పాటు టోర్నమెంటును కొనసాగించారు. అప్పటి లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి, మంత్రి మెట్ల సత్యనారాయణరావుతో పాటు పలువురు ప్రముఖులు ఈ టోర్నమెంటును ప్రోత్సహించారు. అనంతరం కొన్నేళ్ల విరామం అనంతరం ఎస్వీఆర్ పేరిట రెండేళ్ల పాటు ఇన్విటేషన్ పోటీలు నిర్వహించారు.

### నేషనల్ పోటీలకు దేశవ్యాప్త గుర్తింపు

టీడీపీ హయాంలో 2015 నుంచి 2018 వరకు నిమ్మకాయల వెంకటరంగయ్య మెమోరియల్ నేషనల్ వాలీబాల్ పోటీలు జరిగాయి. అప్పటి హోంమంత్రి, ప్రస్తుత పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ పోటీలకు విశేష గుర్తింపు లభించింది. వివిధ రాష్ట్రాల పురుషులు, మహిళల జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ప్రతి ఏటా అయిదు రోజుల పాటు డే అండ్ నైట్ మ్యాచ్‌లు నిర్వహించారు. ఇండియా టీమ్ కెప్టెన్‌లు ఇక్కడ పోటీల్లో పాలుపంచుకున్నారు. వేలాది మంది ఆట తిలకించేలా గ్యాలరీలు ఏర్పాటు చేయడంతో మహిళలు సైతం అధిక సంఖ్యలో హాజరు కావడం విశేషం. దేశ విదేశాల్లో ఆడిన ఆటగాళ్లు గొల్లవిల్లి టోర్నమెంటును ఎంతగానో మెచ్చుకోవడం గమనార్హం. గొల్లవిల్లిలో వాలీబాల్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం మరో ప్రత్యేకత. ఇక్కడ టోర్నమెంటు నిర్వహణకు టెక్నికల్ టీమ్ కూడా ఉంది. ఇప్పుడు ఎస్.యానాంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో మహిళా బీచ్ వాలీబాల్ పోటీల ఏర్పాటుతో వాలీబాల్ క్రీడకు ఉప్పలగుప్తం మండలంతో ఉన్న అనుబంధం మరోసారి రుజువయ్యిందని చెప్పకతప్పదు.

## చలిగాలులు.. చిరుజల్లులు

### జనం ఇబ్బందులు



అమలాపురంలో జల్లులు

అమలాపురం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజుల నుంచి కోనసీమలో తీవ్రమైన చలిగాలులు, వర్షపు జల్లులు పడుతున్నాయి. ప్రజలు చలిగాలులకు ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో తీర ప్రాంతం వెంబడి ఉన్న కోనసీమలోని వివిధ మండలాల్లో చలిగాలుల తీవ్రత అనూహ్యంగా పెరిగిపోయింది. వర్షపు జల్లులు కురుస్తూనే ఉన్నాయి. పశ్చిమ మధ్య నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రరూపం దాల్చి సముద్ర తీరంలో బలహీన పడుతున్న పరిస్థితుల్లో వాతావరణంలో ఈ మార్పులు చోటు చేసుకున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. మరో 24 గంటల్లో ఉత్తర కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే చలిగాలుల తీవ్రతతో రోడ్లపైకి రావడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జర్కిన్లు, మంకీ క్యాప్‌లు, స్వెటర్లు, శాలువాలతో రోడ్లపై తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అమలాపురంలో ఉష్ణోగ్రతలు 21 నుంచి 22 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. ఆకాశం పూర్తిగా మేఘావృతమై చిమ్మచీకటి అలుముకున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. చలిగాలులు వీస్తుండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. చలిగాలుల తీవ్రతతో ఎక్కడికక్కడే చలిమంటలు వేసుకుంటూ ప్రజలు సేద తీరుతున్నారు.

## 16అంగుళాల పుంగనూరు గిత్త జననం


కరప మండలం జడ్.బావారంలో పుంగనూరు గిత్త

కరప, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం జడ్.బావారం గ్రామంలో 16అంగుళాల ఎత్తున్న పుంగనూరు గిత్తదూడ పుట్టి చూపరులకు కనువిందు చేస్తోంది. గ్రామానికి చెందిన పాడి రైతు కంచెర్ల నాగేశ్వరరావు గోవుల మందలోని ఒక ఆవుకు బుధవారం రెండో ఈతగా ఈ గిత్తదూడ పుట్టింది. కేవలం 16అంగుళాల ఎత్తు, 36 అంగుళాల పొడవు, 4 కిలోల బరువున్న ఈ తెల్లటి గిత్తదూడను చేసేందుకు గ్రామస్థులు క్యూ కడుతున్నారు. గత అక్టోబరులో ఇదే రైతుకు చెందిన కర్రిరంగు పుంగనూరు ఆవుకు ఇదే సైజులో ఉన్న గిత్తదూడ పుట్టడం గమనార్హం.

## వివాహితను రక్షించిన మహిళా రక్షక్ టీం

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుందామని రాజమహేంద్రవరం వచ్చిన ఒక వివాహితను తూర్పుగోదావరి జిల్లా మహిళా రక్షక్ టీం రక్షించింది. రాజమహేంద్రవరం గౌతమీ ఘాట్ వద్ద మంగళవారం రాత్రి మండపేటకు చెందిన ఒక వివాహిత ఏడుస్తూ మహిళా రక్షక్ టీంకు కనిపించింది. వెంటనే వారు ఆమె వివరాలు సేకరించారు. వివాహం జరిగి ఎనిమిదేళ్ల అయిందని.. ఇద్దరు పిల్లలు ఉన్నారని.. తన భర్త వేధింపులు తాళలేక చనిపోదామని రాజమహేంద్రవరం వచ్చానని తెలియజేసింది. దీంతో స్పందించిన రక్షక్ టీం ఎస్పీ నరసింహకిశోర్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు స్టేషన్‌కు తరలించి రక్షక్ టీం ఇన్‌చార్జి వివాహిత భర్త, తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బుధవారం వారిని స్టేషన్‌కు రప్పించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆమెను కుటుంబీకులకు అప్పగించారు. వివాహితను రక్షించిన రక్షక్‌టీంను ఎస్పీఅభినందించారు.

## జేఎన్టీయూకేలో.. వాక్ విత్ నేషన్స్

- 194 ప్రపంచ దేశాల జాతీయ పతాకాల ఆవిష్కరణ
- కార్యక్రమంలో పాల్గొన్న వీసీ మురళీకృష్ణ, రెక్టార్ రమణ
- అక్షర క్రమంలో ఆయా దేశాల జాతీయ జెండాల ఏర్పాటు
- దేశంలోని వర్సిటీల్లో ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం



జేఎన్‌టీయూకే పరిపాలనా భవనం వద్ద ఏర్పాటు చేసిన 194 ప్రపంచ దేశాల జాతీయ పతాకాలు... ఏర్పాటుకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ మురళీకృష్ణ

జేఎన్టీయూకే, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూకే ప్రాంగణంలో పూర్వ విద్యార్థి సుందర్ అసోసియేట్స్ ఛైర్మన్ డాక్టర్ బాదం సుందరరావు సహకారంతో విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంవద్ద భిన్నత్వంలో ఏకత్వం అనే నానుడిని స్ఫూర్తిగా తీసుకుని వాక్ విత్ నేషన్స్ పేరుతో ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన 194 ప్రపంచదేశాల జాతీయ పతాకాలను ఏర్పాటుచేశారు. జేఎన్టీయూకే ఇన్‌ఛార్జి ఉపకులపతి కేవీఎస్‌జీ మురళీకృష్ణ బుధవారం ఆ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్రమైన స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉన్న 194 ప్రపంచ దేశాల జాతీయ పతాకాలను ఆదర్శంగా తీసుకుని భారతదేశంలోని విశ్వవిద్యాలయాల్లో మొదటిగా జేఎన్టీయూకేలో ప్రపంచదేశాల జాతీయ జెండాలను ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.

### ప్రపంచంలో ఆరోది..

ప్రపంచంలో జెనీవా, అమెరికాలోని న్యూయార్క్, దక్షిణకొరియాలోని సియోల్, చైనాలోని షాంగై, డొమినికన్ రిపబ్లిక్‌లోని శాంటో డొమింగోలో ప్రపంచ దేశాల జాతీయ జెండాలను ఏర్పాటు చేశారని, ఆరోది కాకినాడ జేఎన్టీయూకేలో ఏర్పాటు చేశామని వీసీ తెలిపారు. వసుధైక కుటుంబం అనేది దీని ముఖ్య ఉద్దేశ్యమని, అన్ని దేశాల జాతీయ పతాకాలు ఒకే చోట ఉండడం ద్వారా కలిగే అనుభూతి చెప్పలేనిదని అన్నారు. భూమిలోని సకల జీవరాశులు ఒక కుటుంబంగా భావిస్తారని, అందుకే ఇక్కడ ప్రపంచ దేశాల జాతీయ పతాకాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

### అక్షర క్రమంలో..

ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన 194 ప్రపంచ దేశాల జాతీయ పతాకాలు అక్షర క్రమంలో ఉంటాయని, ప్రతి జెండా స్తంభానికి క్యూఆర్ కోడ్‌తో కూడిన డిస్‌ప్లేను ఉంచారు. దీని ద్వారా ఆ దేశ జనాభా, రాజధాని, కరెన్సీ తదితర పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.వర్సిటీ అనుబంధ కళాశాలలతోపాటు జిల్లాలోని ప్రతి పాఠశాల, సంస్థ జేఎన్టీయూకేను సందర్శించి ఫొటోలు తీసుకోవడాన్ని గర్వంగా భావించడంతో పాటు విజ్ఞాన, పర్యాటక ప్రదేశంగా మారబోతుందన్నారు. వాక్ విత్ నేషన్స్ అనే ప్రపంచ పౌరసత్వం స్ఫూర్తిని ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని, ఈ ఐకానిక్ ప్రదర్శన మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ కేవీరమణ, ఓఎస్డీ కోటేశ్వరరావు, సీతః శ్రీనివాసులు, మాజీ వీసీలు జీవీఆర్ ప్రసాదరాజు, కె.పద్మరాజు, బాదం సుధారాణి పాల్గొన్నారు.



## నలుగురు మత్స్యకారులూ సురక్షితం

- ఒడ్డుకు చేర్చిన కోస్ట్‌గార్డ్, మెరైన్ బృందాలు

కలెక్టరేట్ (కాకినాడ), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): నడి సముద్రంలో చిక్కుకున్న నలుగురు మత్స్యకారులను కోస్ట్‌గార్డ్, మెరైన్ బృందాలు రక్షించాయి. కాకినాడ పర్లోవపేటకు చెందిన వాడమొదలు ధర్మరాజు, వాడమొదలు పెంటయ్య, మల్లాడి నాని, మల్లాడి సతీష్ చేపల వేటకోసం బోటులో ఈ నెల 23న బయల్దేరారు. భైరవపాలెం మీదుగా 26 నాటికల్ మైళ్లదూరం వెళ్లారు. తుఫాను ప్రభావంతో సముద్రం అలకల్లోలంగా లోపల చిక్కుకున్నారు. కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారి వారిని రక్షించాలని ఇండియన్ కోస్ట్‌గార్డ్‌ను కోరారు. వెంటనే కోస్ట్‌గార్డ్, మెరైన్ బృందాలు ఐసీజీఎస్ కనకలత్ బారువా అనే పెట్రోలింగ్ నౌకలో బుధవారం తెల్లవారుజామున 5.30గంటలకు వెళ్లి నలుగురినీ కాకినాడ హార్బర్‌కు తీసుకొచ్చాయి.కోస్టుగార్డుతోపాటు రిలయన్స్‌ఓఎన్జీసీ అధికారుల సమన్వయంతో రెస్క్యూఆపరేషన్‌ను విజయవంతం చేసినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

## బస్‌షెల్టర్‌ను ఢీకొట్టిన కారు

- ఒకరి మృతి, డ్రైవర్‌కు తీవ్రగాయాలు
- కోనసీమ జిల్లా మోడేకుర్రులో ఘటన


కొత్తపేట మండలం మోడేకుర్రులో బస్‌షెల్టర్‌ను ఢీకొట్టిన కారు


ప్రమాదంలో మృతి చెందిన బీర అర్జున్

కొత్తపేట, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కొత్తపేటమండలం మోడేకుర్రు సమీపంలో ఓ కారు అదుపుతప్పి బస్‌షెల్టర్‌ను ఢీకొట్టిన ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. దీనికి సంబంధించి కొత్తపేట ఏఎస్ఐ జీవీ కృష్ణారావు తెలిపిన వివరాలివి. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం మొగళ్లమూరుకు చెందిన బీర అర్జున్(22) అమలాపురం లోని గణేష్‌నగర్ పరిధి విత్తనాల కాలువ గట్టులో నివాసం ఉంటున్నాడు. అతడు మంగళవారం తెల్లవారుజాము సమయంలో డ్రైవర్ గుబ్బల విజయగోపాలకృష్ణతో కలిసి అమలాపురం నుంచి రావులపాలెం బయలుదేరాడు. కారులో బీర అర్జున్ పడుకోగా డ్రైవర్ కారు అతివేగంతో నడుపుతున్నాడు. కొత్తపేట మండలం మోడేకుర్రు మలుపు వద్దకు వచ్చేసరికి కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న బస్‌షెల్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ఒక వైపు నుజ్జునుజ్జవ్వడంతో బీర అర్జున్ అక్కడికక్కడే మృతిచెందాడు. డ్రైవర్ గోపాలకృష్ణకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అమలాపురం ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అర్జున్ మృతదేహాన్ని కొత్తపేట ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణారావు తెలిపారు.

## కత్తితో వ్యక్తిపై దాడి


దాడిలో గాయపడిన బేతాళ వెంకన్న

పిఠాపురం రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం మండలం బి.కొత్తూరులో వ్యక్తిపై కత్తితో దాడి జరిగింది. గ్రామానికి చెందిన ఎస్.వీరాంజనేయులు మోటారుసైకిల్‌పై వేగంగా వెళ్లడంతో అదే గ్రామానికి చెందిన బేతాళ వెంకన్న నెమ్మదిగా వెళ్లమని చెప్పాడు. దీంతో ఇద్దరి మధ్య వివాదం ఘర్షణకు దారితీసింది. వెంకన్నపై వీరాంజనేయులు కత్తితో దాడి చేయడంతో గాయాలయ్యాయి. బాధితుడిని పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఇద్దరూ పరస్పరం పిఠాపురంరూరల్‌పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధుడి మృతి


గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం

కొత్తపేట, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. దీనికి సంబంధించి ఏఎస్ఐ జీవీ కృష్ణారావు తెలిపిన వివరాలివి. కొత్తపేట బోడిపాలెం వంతెన సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు రెండురోజులుగా సంచరిస్తున్నాడు. మంగళవారం అతడు ఓ చెట్టు వద్ద పడుకుని ఉండడంతో స్థానికులు చనిపోయాడని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా 60ఏళ్ల పైబడిన వృద్ధుడు కొన ఊపిరితో ఉన్నట్లు గుర్తించి 108 అంబులెన్స్ ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఎవరైనా తెలిసిన వారు ఉంటే స్థానిక పోలీసులను సంప్రదించాలని కోరారు.

## ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- ఎస్టీయూ రాష్ట్ర ఎయిడెడ్ కన్వీనర్

దివాన్‌చెరువు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన రూ.2500కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) రాష్ట్ర ఎయిడెడ్ కన్వీనర్ సూరి జయత్రినాథబాబు విజ్ఞప్తి చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్‌చెరువులో విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యంతర భృతి ప్రకటిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన నాయకులు అధికారంలోకి వచ్చి ఆరునెలలు అయినా 12వ పీఆర్‌సీకి సంబంధించి ఏ విధమైన చర్యలు ఇంతవరకూ తీసుకోకపోవడంపట్ల విచారం వ్యక్తం చేశారు. సంబంధితులంతా దీనికోసం ఆశగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. త్వరలో వస్తున్న సంక్రాంతి పండుగ నాటికి 30శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలన్నారు. తద్వారా బోధనకు ఎక్కువ సమయం కేటాయించేలా ఉపాధ్యాయులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సత్యదేవుడి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు


వేదాశీర్వచనం పొందుతున్న జస్టిస్ కిరణ్మయి మండవ

అన్నవరం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి సన్నిధిలో బుధవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి మండవ కుటుంబసభ్యులతో స్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి ఈవో సుబ్బారావు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. పీఆర్వో కృష్ణారావు, భాస్కరప్రసాద్ పాల్గొన్నారు.

### పిఠాపురం పాదగయలో..

పిఠాపురం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పాదగయ క్షేత్రానికి హైకోర్టు జడ్జి కిరణ్మయి బుధవారం విచ్చేశారు. కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లను దర్శించుకుని పూజలు జరిపారు. వేద పండితులు ఆలయ ప్రాశస్త్యం వివరించి ఆశీర్వచనాలు పలికారు. ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ జడ్జికి స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు. మెరైన్ ఎస్పీ రవివర్మ దంపతులు పాదగయలోని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. వారికి ఈవో ప్రసాదాలు అందజేశారు.

## పిఠాపురంలో ముగిసిన శతచండీ మహాయాగం

- సినీనటి అన్నపూర్ణ పూజలు


మహారుద్ర సహిత శతచండీ మహాయాగంలో పాల్గొన్న సినీనటి అన్నపూర్ణ

పిఠాపురం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం బైపాస్ రోడ్డులోని సద్గురు గోపాల్‌బాబా ఆశ్రమంలో మూడు రోజులు జరిగిన శ్రీమహారుద్ర సహిత శతచండీ మహాయాగం బుధవారం ముగిసింది. 108 యజ్ఞ కుండాలతో 116మంది ఋత్విక్కుల మంత్రోచ్ఛారణల మధ్య యాగ క్రతువు నిర్వహించారు. లోక కల్యాణార్థం శ్రీ సన్నిధి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో 50మంది మహాసిద్ధ గురువులు, యోగులు, నాగసాధువుల సమక్షంలో సాయంత్రం మహాపూర్ణాహుతి జరిగింది. ప్రముఖ సినీ నటి అన్నపూర్ణ యాగాన్ని తిలకించిన అనంతరం గోపాల్ బాబా ఆశ్రమంలో పూజలు చేశారు. చివరిరోజు యాగ కార్యక్రమాలను తిలకించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.


దర్శనంకోసం బారులు తీరిన భక్తులు

## అన్నవరంలో భక్తుల రద్దీ

అన్నవరం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి సన్నిధి బుధవారం క్రిస్మస్ సెలవుదినం సందర్భంగా భక్తులతో కిక్కిరిసింది. రాష్ట్రం నలుమూలల నుంచి అశేష సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించారు. స్వామివారి ప్రత్యేక దర్శనానికి రెండుగంటలు, ఉచిత దర్శనానికి మూడుగంటల సమయం భక్తులు క్యూలైన్‌లో వేచిఉన్నారు. బుధవారం ఒక్కరోజు 40వేలమంది స్వామిని దర్శించుకోగా వివిధవిభాగాల ద్వారా రూ.35లక్షల ఆదాయం సమకూరింది.

## పేదలకు అండగా బీజేపీ

- రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి
- బీజేపీలో చేరిన రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు


కంబాలకు బీజేపీ కండువా వేస్తున్న పురందేశ్వరి

గోకవరం,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీజేపీ సభ్యత్వాల సంఖ్య 25లక్షలకు చేరుకుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. గోకవరం-తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు బుధవారం పురందేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె ముందుగా మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలకు అన్ని విధాలా న్యాయం చేసే పార్టీ బీజేపీ అన్నారు. హైందవ ధర్మాన్ని కాపాడేందుకు విజయవాడలో చేపట్టనున్న హైందవ శంఖారావం కార్యక్రమానికి అధికసంఖ్యలో ప్రజలు తరలిరావాలన్నారు. రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు చేరికతో స్థానికంగా బీజేపీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ అధికసంఖ్యలో దళితుల చేరికలు పార్టీ ప్రతిష్ఠతకు దోహదపడతాయన్నారు. రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వాజ్‌పేయి జయంతి, క్రిస్మస్ వేడుకల నడుమ బీజేపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో తనకు ఏవిధమైన బాధ్యత అప్పగించినా క్రమశిక్షణ కల్గిన సైనికుడిలా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకుడు సోము వీర్రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేలుకూరి సూర్యనారాయణరాజు, రేలంగి శ్రీదేవి, కోడూరి లక్ష్మీనారాయణ, కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు చెరుకూరి రామ్‌కుమార్, నాయకులు మట్టా మంగరాజు, సత్తి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక దృష్టి

- విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి


డీఐజీకి పూల మొక్క అందించి ఆహ్వానిస్తున్న చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా

చింతూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మన్యంలో మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక దృష్టిసారించాలని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. చింతూరు పోలీసు కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులకు పలు సూచనలు ఇచ్చారు. గంజాయి తరలింపుపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. మారుమూల ప్రాంతాల ఆదివాసీలతో మమేకమవ్వాలని, ఎప్పటికప్పుడు మావోయిస్టుల సమాచారం అందిపుచ్చుకోవాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు.సరిహద్దు ప్రాంతాలపై నిఘా ఉంచాలన్నారు. కేసులనమోదు, రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.సీఐదుర్గాప్రసాద్, ఎస్ఐరమేష్ పాల్గొన్నారు.

## ముగిసిన కబడ్డీ పోటీలు

- విజేతలుగా నిలిచిన శ్రీకాకుళం బాలుర జట్టు


ప్రథమస్థానం సాధించిన శ్రీకాకుళం జట్టుకు కప్ అందిస్తున్న దృశ్యం

రావులపాలెం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రావులపాలెం సీఆర్సీ క్రీడాప్రాంగణంలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్, సీఆర్సీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 50వ రాష్ట్రస్థాయి బాలుర, బాలికల జూనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు బుధవారంతో ముగిశాయి. బాలుర విభాగం నుంచి ఫైనల్‌కు శ్రీకాకుళం, విజయనగరం బాలుర జట్లు చేరుకున్నాయి. శ్రీకాకుళం జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. విజయనగరం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. దీంతో విజేతలకు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుగూరి వెంకటరెడ్డి, కార్యదర్శి యలమించిలి శ్రీకాంత్, సీఆర్సీ అధ్యక్షుడు తాడి నాగమోహన్‌రెడ్డి, కార్యదర్శి కర్రి అశోక్‌రెడ్డి, స్పోర్ట్స్ డైరక్టర్ వీరరాఘవరెడ్డి, అంజనికుమార్‌రెడ్డి, చిర్ల కనికిరెడ్డి తదితరులు విజేతలకు కప్, బహుమతులను అందచేశారు.

## మహిళ హత్య

- ఆలస్యంగా వెలుగు చూసిన వైనం


మణి మృతదేహం

కాకినాడ క్రైం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఓ మహిళ హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ జగన్నాథపురం కేశనవారిదొడ్డికి చెందిన ఉప్పాడ మణి(31) 17ఏళ్ల క్రితం మనస్పర్థల కారణంగా తన భర్త ఆదినారాయణతో విడిపోయింది. వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె నిమ్మకాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో ఆమెకు ఏడేళ్ల క్రితం సెంట్రింగ్ పని చేసే కర్రి శంకర్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి అది కాస్తా సహజీవనంగా మారింది. వారు కేశనవారి దొడ్డిలో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని నివసిస్తున్నారు. కాగా వారి మధ్య కొంతకాలంగా ఆర్థికపరమైన సమస్యలు తలెత్తాయి. ఈ క్రమంలో ఈనెల 22వతేదీ అర్ధరాత్రి ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణ నేపథ్యంలో శంకర్ ఆమె ముఖంపై పిడిగుద్దులు కురిపించి హత్య చేశాడు. మరుసటిరోజు ఉదయం ఆమె కుటుంబీకులకు ఫోన్ చేసి ఓ కథ అల్లాడు. తాను ఉదయాన్నే పనికి వెళ్లానని, మణికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని తిరిగి ఇంటికి వెళ్లి చూసేసరికి మంచంపై విగత జీవురాలిగా పడి ఉందని చెప్పాడు. అనంతరం మృతురాలి సోదరుడు ఉప్పాడ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేర కు వన్‌టౌన్ సీఐ ఎం.నాగదుర్గారావ్ సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జీజీహెచ్ మార్చురీకి తరలించారు. నిందితుడు శంకర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా డబ్బుల కోసం తానే మణిని హత్య చేసినట్లు అంగీకరించాడని సీఐ నాగదుర్గారావ్ తెలిపారు. ఈ ఘటనపై కాకినాడ వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నప్రసాద ట్రస్టుకు విరాళం

అయినవిల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలుకు చెందిన ఎం.శ్రీనివాస్-పద్మావతి దంపతులు బుధవారం అయినవిల్లి శ్రీసిద్ధివినాయకుడిని దర్శించుకున్నారు. అన్నప్రసాదట్రస్టుకు రూ.10,116 విరాళం అందించారు.ప్రధానార్చకులు దాతకుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం అందజేసి శేషవస్త్రంతోసత్కరించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

## రావులమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

అంబాజీపేట, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): గంగలకుర్రు గ్రామదేవత శ్రీరావులమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద ఏకాహం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# మెట్ల సత్యనారాయణరావుకు నివాళి


నల్లవంతెన దిగువన ఉన్న డాక్టర్ మెట్ల విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి సుభాష్ తదితరులు


మెట్ల ఘాట్‌లో నివాళులర్పిస్తున్న టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులు

● నివాళులర్పించిన మంత్రి సుభాష్, ఎమ్మెల్యేలు, టీడీపీ, జనసేన నేతలు

అమలాపురం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి దివంగత నేత డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు 9వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. అమలాపురం పట్టణంలోని ఎర్రవంతెన సమీపంలో గల మెట్ల సత్యనారాయణరావు స్మారక ఘాట్ వద్ద జిల్లాకు చెందిన టీడీపీ, జనసేన నేతలు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తొలుత నల్లవంతెన వద్దనున్న మెట్ల సత్యనారాయణరావు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, దాట్ల బుచ్చిబాబు, జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబుతో పాటు టీడీపీ, జనసేనకు చెందిన అనేక మంది నాయకులు మెట్ల ఘాట్ వద్ద ఆయన స్మారక చిహ్నం వద్ద ఘన నివాళులర్పించారు. కోనసీమలో రాజకీయంగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి ఈప్రాంత ప్రజల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన మెట్ల సత్యనారాయణరావు ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అమలు చేయాల్సిందిగా ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. తొలుత మెట్ల రమణబాబు ఇంటి వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లిన టీడీపీ నాయకులు నల్లవంతెనతో పాటు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సత్యనారాయణరావు విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి ఘాట్ వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, చిల్లా పురుషోత్తం, టీడీపీ నాయకులు, దెందుకూరి సత్తిబాబురాజు, నల్లా స్వామి, పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయవెంకటలక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, జంగా అబ్బాయి వెంకన్న, దున్నాల దుర్గ, చిక్కాల గణేష్, బోనం సత్తిబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, గంపల సత్యప్రసాద్, యేడిద శ్రీను, కంచిపల్లి అబ్బులు, వలవల శివరావు, ఆశెట్టి ఆదిబాబుతో పాటు అనేకమంది టీడీపీ, జనసేనకు చెందిన నేతలు పాల్గొన్నారు. కమ్యూనిస్టు నేత కె.సత్తిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ నల్లా విష్ణు, బీజేపీ నాయకుడు నల్లా పవన్‌కుమార్‌తో పాటు అనేక మంది మెట్ల ఘాట్‌ను సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కోనసీమ ప్రాంత అభివృద్ధికి డాక్టర్ మెట్ల చేసిన కృషిని కొనియాడుతూ పలువురు వక్తలు ప్రసంగాలు చేశారు.

### మెట్లకు ఘన నివాళి

అల్లవరం, డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దివంగత డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు 9వ వర్ధంతిని కొమరగిరిపట్నం మెట్ల రామమూర్తి సహకార సొసైటీ వద్ద నిర్వహించారు. మెట్ల విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. పలువురు ఆయన సేవలను కొనియాడారు. సీఈవో కొమ్మూరి సత్తిబాబు, సొసైటీ మాజీ అధ్యక్షుడు గునిశెట్టి రోహిణికుమార్, గుర్రం బాబులు, ఉపసర్పంచ్ గుర్రం శ్రీను, అడబాల ఏడుకొండలు, పిండి గణపయ్య, నల్లా రాము, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

అమలాపురం టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను తక్షణం మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండు చేస్తూ వన్నెచింతలపూడి మెయిన్‌రోడ్డులో అంబేడ్కర్ ఆదర్శ సేవాసంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకంచేసి నివాళులర్పించారు. సమనస సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరమట మోహన్‌కుమార్, నక్కా కృష్ణ పరమట వెంకటేశ్వరరావు, కందేరి వెంకటరమణ, పరమట సురేష్, కుంచే వెంకటేష్, పరమట భీమామహేష్, కందేరి సంజీవయ్య, మోర్త రంగారావు, కుంచే అర్జున్ తదితరులు పాల్గొని అమిత్‌షాపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.


వన్నెచింతలపూడిలో కేంద్రమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సేవాసంఘం సభ్యులు

# ముగిసిన అఖండ కాలభైరవ హోమం

అమలాపురం టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): శ్రీగౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో కాలభైరావాష్టమిని పురస్కరించుకుని అమలాపురం విద్యుత్ నగర్‌లోని ఆదిశేషా నిలయంలో ప్రారంభించిన అఖండ కాలభైరవ హోమం బుధవారం మహాపూర్ణాహుతితో ముగిసింది. యజ్ఞకర్తలుగా రవణం నరేంద్రకుమార్-నాగకృష్ణవేణి దంపతులు పాల్గొనగా 170గంటల పాటు నిర్విరామంగా తంత్రోక్త శ్రీధూమ్ర వారాహి సహిత కాలభైరవ అఖండ హోమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. వందలాది గుమ్మడికాయలతో, వేలాది కొబ్బరికాయలతో హోమం జరిపించారు. సర్వదేవతా, కలశ, అఖండ దీప ఉద్వాసనలు, డాగ్‌స్టార్ అవనతంతో పూజా కార్యక్రమాలు ముగిశాయి. అక్షయపాత్ర సభ్యులు తూము దొరబాబు, రమేష్, దుర్గ, ప్రసాద్, కుమారి, శ్రీదేవి, మణి, జ్యోతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతత్వాన్ని మేల్కొల్పిన ఏసుక్రీస్తు

● ఘనంగా క్రిస్మస్ వేడుకలు
● క్రైస్తవ విశ్వాసులతో కిటకిటలాడిన ప్రార్థనా మందిరాలు
● ఏసుక్రీస్తును స్తుతిస్తూ ప్రార్థనలు





అమలాపురంలో క్రిస్మస్ సందేశం ఇస్తున్న రెవ.కార్ల్‌డేవిడ్ కొమానపల్లి, రెవ.ఎర్నెస్ట్ తాతపూడి, చిన్నారుల ఆనందోత్సాహాల నృత్యాలు, ముమ్మిడివరం చర్చిలో గీతాల ఆలాపన




పి.గన్నవరం: కందాలపాలెం యేరుషలేము మందిరంలో ప్రార్థనలు, ముమ్మిడివరం: టీడీపీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బుచ్చిబాబు, ముమ్మిడివరం సెయింట్‌పాల్ లూథరన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు


యానాం రోమన్ కేథలిక్ చర్చిలో కులమతాలకు అతీతంగా వచ్చి కొవ్వొత్తులు వెలిగించిన భక్తులు

అమలాపురంటౌన్, డిసెంబర్25(ఆంధ్రజ్యోతి): మానవుల్లో ప్రేమ తత్వాన్ని మేల్కొల్పి మానవత్వం మూర్తీభవించిన మహనీయులుగా మార్చేందుకు ఏసుక్రీస్తు భూలోకానికి నరావతారిగా వచ్చారని మన్నాజూబ్లీ చర్చి సంఘ కాపరులు రెవ.కార్ల్ డేవిడ్ కొమానపల్లి, రెవ.ఎర్నెస్ట్ తాతపూడి, ఎస్తేరుజ్యోతి తాతపూడి, సెయింట్ లూథరన్ చర్చి సంఘ కాపరి రెవ.కేకే పాల్, బ్రదర్ నోబుల్ ప్రవీణ్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని అమలాపురం పట్టణ పరిసర ప్రాంతాల్లో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. నల్లవంతెన దిగువన ఉన్న మన్నా జూబ్లీ చర్చి, జీడీఎం చర్చి, మెయిన్‌రోడ్డులోని సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలలో వేలాది మంది ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మహిపాలవీధిలోని అమలోద్భవీ మాత ఆలయంలో బాలఏసు ప్రతిమను ఉంచి పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. మన్నా జూబ్లీ చర్చిలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని క్రీస్తు జననాన్ని వివరిస్తూ రూపొందించిన నాటిక, నృత్య ప్రదర్శనలు, దేవదూతల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పలు ప్రార్థనా మందిరాల్లో ప్రేమామయుడైన యేసు నేడు పుట్టెను.. అంటూ ప్రార్థనా గీతాలు ఆలపించారు. ఏసుక్రీస్తును స్తుతిస్తూ యువత ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ కేక్‌లను కట్‌చేసి అందరికీ పంచారు. స్థానిక చర్చిలో రెవెన్యూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ వాసా ఎస్.దివాకర్, గీత దంపతులు చిన్నారులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. లూథరన్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో సెనేడ్ డెలిగేట్ నక్కా రాజ్‌కిశోర్, కోశాధికారి కె.పెద్దబ్బాయి, గూటం ప్రసాద్, మెండి ఇజ్రాయిల్‌రాజు, జి.కృపావరం పాల్గొన్నారు.

### టీడీపీ కార్యాలయంలో వేడుకలు

ముమ్మిడివరం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు కాశి లాజర్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు కేక్‌ను కట్‌చేసి నియోజకవర్గంలోని ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, రాష్ట్ర మాలకార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణకుమార్, అర్థాని శ్రీనివాసరావు, పొద్దోకు నారాయణరావు, కడలి నాగు, పిల్లి నాగరాజు, మాదాల బుజ్జి, యాళ్ల ఉదయ్, కురసాల శివబాబు, పాయసం చిన్నీ, గొల్లపల్లి గోపి, దాట్ల బాబు, బొక్కా సురేష్, కోరుకొండ శివ, రెడ్డి సుబ్బారావు విత్తనాల అర్జున్, దంగేటి శ్రీనివాస్, బూరుగ కల్యాణ్, బడుగు సందీప్‌సాయి, కాశి సిద్ధార్థకుమార్, వడ్డి ఏడుకొండలు, వలీబాబా పాల్గొన్నారు. ఏసుక్రీస్తు జన్మదినం (క్రిస్మస్)ను క్రైస్తవులు బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. పేదలకు క్రైస్తవులు తమ శక్తిమేరకు దానధర్మాలు చేశారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలవారు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రాత్రి నుంచే చర్చిల్లో కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. ముమ్మిడివరంలోని సెయింట్‌పాల్ లూథరన్ చర్చిలో పాస్టర్ రెవ ఎన్.సునీల్, పెంతుకోస్తు ప్రార్థనా మందిరంలో రెవ శామ్యూల్, వరల్డ్ పీస్ ఇవేంజికల్ చర్చిలో పాస్టర్ ప్రభుదానం, కత్రివేల్ ప్రార్థనా మందిరంలో పాస్టర్ క్రిస్టాఫర్, ఇంజియన్ పెంతుకోస్తు చర్చిలో పాస్టర్ జ్యోతిబాబు, రమాబ్లూసింగ్ చర్చిలో ఫిలిప్స్, జీడీఎం చర్చిలో పాస్టర్ విలియమ్స్, మున్నా చర్చిలో పాస్టర్ జయదానంలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజలకు సేవా, కరుణాతత్వాన్ని బోధించిన ఏసుక్రీస్తు ప్రబోధం ఆచరణీయమని పాస్టర్లు సందేశంలో పేర్కొన్నారు.

### చిన్నారుల నృత్య ప్రదర్శనలు

పి.గన్నవరం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ వేడుకలను మండలంలోని పలు ప్రార్థనా మందిరాల్లో బుధవారం నిర్వహించారు. పోతవరం లూర్థుమాత క్షేత్రంలో ఫాదర్ చెరుకుపల్లి సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నాగుల్లంక నూతన యేరుషలేము చర్చిలో సంస్థ కార్యదర్శి యు.జాన్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన చిన్న పిల్లల క్రిస్మస్ వేడుకల్లో ఫాదర్ జి.దానియేలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు పాటలు, నృత్యప్రదర్శనలతో అలరించారు. బెల్లంపూడి పరిశుద్ధ మత్తయి లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ ఎం.ఉదయ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలను సుందరంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

### క్రిస్టియన్ ప్రేయర్ హౌస్‌లో వేడుకలు

అంబాజీపేట, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ వేడుకలను బుధవారం మండలంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. పలు చర్చిలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఇరుసుమండ సెయింట్ జోషఫ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అంబాజీపేటలోని క్రిస్టియన్ ప్రేయర్ హౌస్‌లో బిషప్ జార్జి పాపప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాచవరం పరిధిలోని పోతాయిలంక వద్ద ఉన్న చర్చిలో పాస్టర్ డాక్టర్ చికిలే ధనరాజు, పలు క్రైస్తవ మందిరాల్లో పాస్టర్లు ప్రశాంతకుమార్, కరుణాకర్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు జల్లి విక్టర్‌కుమార్, కుసుమ రత్నం, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రేమవిందులు ఏర్పాటు

కాట్రేనికోన, డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన మండలంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌లు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. చర్చిల వద్ద ప్రార్థనా సమావేశాలు ఏర్పాటుచేశారు. ప్రేమవిందులు ఏర్పాటయ్యాయి. వివిధవర్గాల ప్రజలు క్రైస్తవులను కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చిలను విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. కాట్రేనికోన, బంటుమిల్లి, లక్ష్మీవాడ, పల్లంకుర్రు, కందికుప్ప, ఉప్పూడి, నడవపల్లి, గెద్దనపల్లి, దొంతికుర్రు, వేట్లపాలెం తదితర గ్రామాల్లో క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు.

### ఆకట్టుకున్న పశువుల పాక సెట్టింగ్స్

మామిడికుదురు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తు పుట్టిన రోజైన క్రిస్మస్ పర్వదినాన్ని బుధవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో వాడవాడలా నిర్వహించుకున్నారు. చర్చిల్లో క్రిస్మస్ ట్రీలు, ఆయన జన్మించిన పశువుల పాక సెట్టింగులు, నక్షత్రాలు ఏర్పాటుచేసి ప్రత్యేక ప్రార్థనలు, అన్న సమారాధనలు నిర్వహించారు. మగటపల్లి సీయోను ప్రార్థనా మందిరం, మామిడికుదురులోని స్వస్థత పర్ణశాల, క్రీస్తురాజు దేవాలయం, జగ్గన్నపేటలోని ట్రినిటీ చర్చిలోను క్రిస్మస్ సందేశాలను పాస్టర్లు అందించారు. ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

### క్రీస్తు బోధనలతో శాంతిమార్గం

రాజోలు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లోని చర్చిల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యుద్దీపాలంకరణలు, క్రిస్మస్‌స్టార్లతో చర్చిలను ముస్తాబు చేశారు. పలువురు నాయకులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధనలు అందరికీ శాంతిమార్గాన్ని చూపిస్తాయన్నారు.

### అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

అంతర్వేది, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలంలో క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటాయి. అంతర్వేదిపాలెం పరంజ్యోతి చర్చి, మండలంలో పలుచోట్ల యూత్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రార్థనా మందిరాలను విద్యుద్దీపాలు, క్రిస్మస్ ట్రీలు, స్టార్లతో అలంకరించారు. ప్రార్థనా మందిరాల్లో పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అంతర్వేది, సఖినేటిపల్లి, మోరి, రామేశ్వరం తదితర గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

### ఆరాధనా మందిరాలు అలంకరణ

ఉప్పలగుప్తం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు ఆరాధనా మందిరాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. క్రైస్తవులు వేకువజామున శాంతి గీతాలను ఆలపిస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఆరాధన మందిరాల వద్ద ప్రత్యేక సువార్త సభలు ఏర్పాటు చేశారు. అన్య మతస్తులు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

### పేదలకు దుస్తులు పంపిణీ

మలికిపురం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ సందర్భంగా బుధవారం ప్రార్థనా మందిరాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలుచోట్ల పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. చర్చిలన్నీ సుందరంగా విద్యుద్దీపాలంకరణలతో అలంకరించారు. కొవ్వొత్తులు వెలిగించి క్రైస్తవ గీతాలను ఆలపించారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

### వేడుకగా క్రిస్మస్ ఆరాధనలు

అల్లవరం, డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ సందర్భంగా అల్లవరం మండలంలోని క్రైస్తవ ఆరాధన మందిరాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు వై.నవీన్‌కుమార్, అడ్డాల దావీద్, టి.మోజెష్, ఎన్జే రాజు, జేఎస్ ప్రకాష్ ఆధ్వర్యంలో గోడితిప్ప, దేవగుప్తం, తుమ్మలపల్లి, కొమరగిరిపట్నం, గోడిలంక, గూడాల తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

### యానాంలో క్రిస్మస్ వేడుకలు

యానాం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): యానాం నియోజకవర్గ పరిధిలో ఉన్నచర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలతో స్థానిక రోమన్ కేథలిక్ చర్చి కిక్కిరిసింది. ఈచర్చిలో సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా క్రైస్తవులే కాకుండా యానాం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు కులమతాలకు అతీతంగా వచ్చి ప్రార్థనలుచేసి కొవ్వొత్తులు వెలిగించారు. ఆర్‌సీ చర్చి ఫాదర్ మారియాదాస్ నేతృత్వంలో ప్రార్థనలు నిర్వహించారు. యానాంలోని పలు చర్చిల్లో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ప్రార్థనలు నిర్వహించారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

మనుధర్మశాస్త్ర ప్రతుల దహనం


గడియారస్తంభం సెంటర్‌లో మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేస్తున్న దళిత ప్రజాసంఘాల నాయకులు

అమలాపురం టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడిచి మను అధర్మ శాస్త్రాన్ని చాప కింద నీరులా అమలు చేస్తున్నారని భారత రిపబ్లికన్ పార్టీ జాతీయ కార్యదర్శి డీబీ లోక్ ఆరోపించారు. పార్లమెంటులో మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేసిన రోజును పురస్కరించుకుని అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో బుధవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేశారు. దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబూరావు, వీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు, నాయకులు ములపర్తి సత్యనారాయణ, కాశి రాంబోధి, కటికదల సత్యనారాయణ, దాసరి చిరంజీవి, కాశి వెంకట్రావు, నాగాబత్తుల నరసింహమూర్తి, ముత్తాబత్తుల శ్రీనివాసరావు, జంగా రాజేంద్రకుమార్, నాతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మిడివరంలో మనువు దిష్టిబొమ్మ దహనం

ముమ్మిడివరం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): దేశంలో కుల వ్యవస్థకు కారణమైన మనుస్మృతి ప్రతులను దహనంచేసి మానవహక్కులను పరిరక్షించుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు పిలుపునిచ్చారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పోలమ్మచెరువు గట్టున జైబుద్ధ పార్కు ఆవరణలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, అంబేడ్కర్ సంఘీయులు, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మనుస్మృతి దహన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వచ్చి తరలివెళ్లి 216జాతీయ రహదారిపై మనువు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా రిపబ్లికన్ పార్టీ నాయకులు దోనిపాటి అంజనేయులు మాట్లాడారు. నాటి స్ఫూర్తితో మానవ మనుగడకు అడ్డంగా నిలిచిన మనుస్మృతిని దహనం చేద్దాం.. మానవ హక్కులను కాపాడుదామంటూ నినాదాలు చేశారు. చీకురుమెల్లి శ్రీనివాసరావు, దేవరపల్లి ఏడుకొండలు, బుడితి శ్రీనివాస్, అయినవిల్లి వలీబాబా, రేవు త్రిమూర్తులు, యడ్ల చిట్టిబాబు పాల్గొన్నారు.

### ముక్తేశ్వరంలో మనుధర్మశాస్త్ర ప్రతుల దహనం

అయినవిల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): అసమానతలను సృష్టించిన మనుధర్మ ఆచరణను నిర్మూలించినప్పుడే దేశ సమైక్యత సాధ్యపడుతుందని మాలమహానాడు అధ్యక్షుడు గిడ్డి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ముక్తేశ్వరం అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం మనుస్మృతి దహన దివస్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా న్యాయవాది బడుగు భాస్కరజోగేష్ మాట్లాడారు. మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేశారు. జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ భయ్యా చినబాబు, సర్పంచ్ కాకర బాబ్జి, బొక్కా రామచంద్రరావు, వరలక్ష్మినరసింహరామ్, కుంచే చంద్రకాంతుడు, వస్కా శ్యామ్‌సుందర్, కుసుమ బహుగుణ, దాకే రాజేశ్వరరావుపాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి వేడుకలు


మామిడికుదురులో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

అమలాపురం టౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలను బుధవారం బీజేపీ జిల్లాశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం కన్వీనర్ చెరుకూరి గోపాలకృష్ణ, సీనియర్ నాయకుడు ఆర్వీ నాయుడు మాజీ ప్రధాని వాజపేయి చిత్రపటానికి నివాళులర్పించారు. జనసంఘ్ నేతగా ఉన్నప్పటి నుంచి వాజపేయితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నాయకులు కొండేటి ఈశ్వర్‌గౌడ్, అరిగెల తేజ, కాళ్లకూరి గోపి, చిలకమర్రి కస్తూరి, చిలకమర్రి సాగర్, అడపా శ్రీనివాస్, పరమేష్, పావులూరి వెంకట్, సుంకర సాయి, దేగల వెంకటరమణ, గుమ్మళ్ల రెడ్డినాయుడు, గాణాల సాయి పాల్గొన్నారు.

**ముమ్మిడివరం, (ఆంధ్రజ్యోతి):** ముమ్మిడివరంలో కొడమర్తి రామభాస్కర్ వెంకటరత్నశర్మ ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి వేడుకలు జరుపుకున్నారు. వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి గొలకోటి వెంకటరెడ్డి, మూర్తిరాజు, రామసత్తిబాబు, సత్యనారాయణరాజు పాల్గొన్నారు. ముమ్మిడివరం పట్టణంలో కొయ్యల దుర్గారావు ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి వేడుకలు జరిపారు. సీనియర్ నాయకుడు అల్లూరి వెంకటసత్యనారాయణరాజు, పసుమర్తి వెంకటసుబ్బారావు, సురవరం గంగాధర్, బసవా విశ్వేశ్వరరావు, బసవా శ్రీహరిబాబు, మట్టపర్తి శ్రీను, యల్లమిల్లి వెంకటేశ్వరరావు, వాడ్రేవు అజయ్‌కుమార్‌వర్మ, అక్కింతల రమణ, కోనే రామమూర్తిపాల్గొన్నారు.

**కాట్రేనికోన, (ఆంధ్రజ్యోతి):** చెయ్యేరులో బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు మట్ట సూరిబాబు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొలకోటి వెంకటరెడ్డి, జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, జిల్లా కన్వీనర్ సుంకర నాగేశ్వరరావు, నంద్యాల నరసింహస్వామి, రెడ్డి రమణారావు, సాయిఅఖిల్, శివకుమార్, సురేష్ పాల్గొన్నారు.

**అంతర్వేది, (ఆంధ్రజ్యోతి):** బీజేపీ సఖినేటిపల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజపేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా సఖినేటిపల్లి సెంటర్‌లో బీజేపీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మాలే శ్రీనివాసనగేష్, బీజేపీ డ్రైనేజీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చెంపాటి శివరామకృష్ణంరాజు, మండల ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, అల్లూరి సత్యనారాయణరాజు, రావూరి వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

**పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి):** పి.గన్నవరం సీహెచ్‌సీలో బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ తిక్క సత్యనారాయణ ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక ఆసుపత్రిసిబ్బందితో కలిసి పళ్లు పంచారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి గోపాలకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది జీఎల్‌ఏ కుమారి, నాయకులు చీకరమిల్లి శ్రీనివాసరావు, అడ్డాల వెంకటేశ్వరరావు, కోలా గోపాలకృష్ణ, మేడిది సత్యనారాయణ, మాను కొండ సుబ్బారావు, మట్టపర్తి వెంకటనారాయణ, కుడిపూడి సూర్యనారాయణ, గంగాధర్ పాల్గొన్నారు.

**మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి):** ప్రధానిగాదేశంలో సుస్థిర పాలన అందించిన మహనీయుడు వాజ్‌పేయి అని మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా పేర్కొన్నారు. వాజ్‌పేయి శతజయంతి వేడుకలను మామిడికుదురు, మగటపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. మామిడికుదురులో జరిగిన కార్యక్రమంలో వేమా పాల్గొన్నారు. మెండా ఆదినారాయణ, కంకిపాటి సుబ్బారావు, గాడి సత్తిబాబు, అడపా వెంకటరత్నం, నక్కా త్రిలోచనరావు, వేగి వెంకటేశ్వరరావు, పసుపులేటి మహాలక్ష్మిరావు, కోటిపల్లి సాయిబాబు పాల్గొన్నారు.

## గుబ్బల శ్రీనివాస్‌కు సత్కారం

ముమ్మిడివరం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీచైర్మన్‌గా ఎంపికైన గుబ్బల శ్రీనివాస్‌ను టీడీపీ నాయకులు సత్కరించి అభినందించారు. బుధవారం ముమ్మిడివరంలోని తాడి నరసింహారావు స్వగృహం వద్ద గుబ్బల శ్రీనివాస్‌ను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు, దాట్ల బాబు, రెడ్డి సుబ్బారావు, యాళ్ల ఉదయ్, గొల్లపల్లి గోపిలతో పాటు పలువురు పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు.

## రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

టీమ్ చాంపియన్ షిప్‌ను దక్కించుకున్న క్రీడాకారులు



అమలాపురం టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కృష్ణలంకలో జరిగిన అండర్-17 పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో అమలాపురం హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్‌లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు ప్రతిభ చాటి పతకాలు సాధించారు. పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి టీమ్ చాంపియన్ షిప్‌ను దక్కించుకున్నారని జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈపోటీల్లో ఇందుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 59కిలోల విభాగంలో జె.జితేంద్రదొర ప్రథమస్థానం, 66కిలోల విభాగంలో వి.సోమశేఖర్, 74కిలోల విభాగంలో కె.నాని ద్వితీయస్థానాలు, 52కిలోలవిభాగంలో బి.సింధు తృతీయస్థానం సాధించి పతకాలు దక్కించుకున్నారు. జిల్లా జట్టుకు కోచ్‌గా ఎం.వీరేంద్ర, మేనేజర్‌గా బి.బుజ్జి వ్యవహరించారు. బుధవారం అమలాపురం హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్‌లో పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లాశాఖ కోశాధికారి దొమ్మేటి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సభలో క్రీడాకారులను అభినందించి సత్కరించారు. ఎంపీ.సముద్రం, ఆకుల శివ, చీకట్ల సత్యనారాయణమూర్తి, వాకపల్లి దొరబాబు, వెంకట్, చందు, జయప్రకాష్, బాబి పాల్గొన్నారు.

### నడింపల్లి కుటుంబానికి పరామర్శ

అల్లవరం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కోడూరుపాడులో నడింపల్లి సత్యవతిదేవి మృతితో సతీవియోగంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ నేత ఎస్‌కేబీఆర్ కళాశాల చైర్మన్, సర్పంచ్ నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజును పలువురుటీడీపీ ప్రముఖులు, అధికారులు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి పురుషోత్తం, టీడీపీ రాష్ట్ర నేత పెచ్చెట్టి చంద్రమౌళి, పంచాయతీ రాజ్ డీఈఈ అన్యం రాంబాబు, బొర్రా ఈశ్వరరావు, చింతా శ్రీనివాస్, పొలిశెట్టి భాస్కరరావు, పృథ్వీరాజ్, సర్పంచ్‌లు సాధనాల వెంకట్రావు, చిట్నీడి శ్రీదేవి, తోట శ్రీదేవి, నరసింహారావు తదితరులు సుబ్రహ్మణ్యంరాజును పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

### ర్యాలీని విజయవంతం చేయండి

రాజోలు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాజోలు అంబేడ్కర్ సామాజిక భవనంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎమ్మెస్పీ అధికార ప్రతినిధి ఎన్.సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండపల్లి శ్రీదేవి ఈనెల27వతేదీన జిల్లా పర్యటనలో భాగంగా రాజోలు మండలం శివకోడు తెలగ కల్యాణ మండపంలో జరగబోయే సభకు హాజరు కానున్నందున అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. శెట్టెం శ్రీనివాస్, ఎం.బాబు, లంక సురేష్, చుట్టుగుళ్ల సత్యనారాయణ, బొంతు సుధాకర్ పాల్గొన్నారు.

## నిరసన పోరుబాటను విజయవంతం చేయండి

పి.గన్నవరం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడంపై ఈనెల 27న పి.గన్నవరంలో చేపట్టే నిరసన పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీ చైర్మన్, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. నిరసన పోరుబాట పోస్టర్ ఆయన ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీలు బూడిద వరలక్ష్మి, గన్నవరపు శ్రీనివాస్, నేలపూడి స్టాలిన్‌బాబు, నక్కా వెంకటేశ్వరరావు, విత్తనాల శేఖర్, కుడిపూడి విద్యాసాగర్, అడ్డగళ్ల వెంకటసాయిరాం, కొంబత్తుల ఏసు, పితాని నరసింహారావు, మద్దుల వరలక్ష్మి, సాధనాల రమేష్, కొక్కిరి రవికుమార్ పాల్గొన్నారు.

### కార్యకర్తగా గుర్తించాలి: వైసీపీ నాయకుడి ఆవేదన

కార్యకర్తను గుర్తించాలని మాజీ సీఎం జగన్‌ను వేడుకుంటున్నానని పి.గన్నవరంలో జరిగిన వైసీపీ సమావేశంలో వైసీపీ అయినవిల్లి మండలం అధ్యక్షుడు కుడిపూడి విద్యాసాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఎన్నిబాధలు పడ్డారో ఇప్పటికైనా గుర్తెరిగి పార్టీ అధినాయకత్వం విధానంలో కొంత మార్పు రావాలన్నారు. వలంటీర్ వ్యవస్థను పెంచిపోషించుకోండి కానీ కార్యకర్తను పట్టించుకోవాలన్నారు. 2027లోమనమే గెలుస్తామని పెద్దలు చెబుతున్నారని, అప్పుడు కూడా నేను బటన్‌లే నొక్కుకుంటాను, వలంటీర్లను పెట్టుకుంటామంటే మాత్రం కార్యకర్త డీలాపడిపోయి వ్యవస్థ సర్వనాశనం అయిపోతుందని జోస్యం చెప్పారు. కార్యకర్తకు ఒక్క అపాయింట్ మెంట్ దొరకని పరిస్థితిఅని, సీఎంను కలవాలంటే 36మంది ప్రొటోకాల్ ఉండేదన్నారు.

### ఫిబ్రవరి 11న ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయండి

అమలాపురంటౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీ ఏజెంట్లు, ఖాతాదారులకు మేలు చేకూర్చే నిర్ణయాలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో ఫిబ్రవరి11న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ ఇండియా రాజమహేంద్రవరం డివిజన్ అధ్యక్షుడు వై.విశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పిలుపునిచ్చారు. యూనియన్ అధ్యక్షుడు సానబోయిన వీరభద్రరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్ తరపున ఇప్పటి వరకు 58ముఖ్య డిమాండ్లను సాధించామన్నారు. కార్యవర్గ సభ్యులంతా ధర్నాకు వెళ్లేందుకు ఏకవాక్య తీర్మానం చేశారు. లైఫ్‌ఇన్సూరెన్సు కంపెనీలో వస్తున్న మార్పులపై చర్చించారు. బ్రాంచికార్యదర్శి గుమ్మలూరి వినాయకరావు, కోశాధికారి దొమ్మేటి శివస్వామి, ఉపాధ్యక్షులు శీలం లంకేశ్వరుడు, కోరుమిల్లి మధు, ఆర్గనైజింగ్ కార్యదర్శి అయినవిల్లి నాగేంద్రకుమార్, సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి నాగభూషణం, ఈసీ సభ్యులు లక్కింశెట్టి వరలక్ష్మి పాల్గొన్నారు.

### రేపు మినీ జాబ్‌మేళా

అమలాపురంటౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల27న స్థానిక నల్లవంతెన దిగువన ఉన్న మిరియం కళాశాలలో మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ నల్లా తమ్మేశ్వరరావు తెలిపారు. పదినుంచి ఇంటర్, డిగ్రీ, బీటెక్‌చదివిన నిరుద్యోగ అభ్యర్థులు తమ బయోడేటా, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో, విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. వివరాలకు సెల్ 9380808275ను సంప్రదించాలన్నారు.

### సీతారామచంద్రుల రథోత్సవం

అమలాపురం టౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పురాతన కాలం నాటి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వద్ద విశేష పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం బాలభక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్రస్వామివారి రథోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖులు కొత్తూరి శ్రీనివాస్, జిల్లెల్ల గోపి, పవన్, బాను, దేవస్థానం ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండపేట







వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## వాడపల్లి ఆలయంలో భక్తుల సందడి

ఆత్రేయపురం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం బుధవారం భక్తుల రద్దీతో సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులుతీరారు. వేకువజామునే స్వామివారికి గోదావరి జలాలను తీసుకువచ్చి స్నపనమూర్తులకు అభిషేకం చేశారు. అనంతరం తిరుప్పావై వేదపారాయణం జరిపారు. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు అన్నప్రసాదంలో పాల్గొనారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.5,88,625 వచ్చినట్టు ఉపకమీషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి రావులపాలేనికి చెందిన పడాల వీర్రెడ్డి, కృష్ణవేణి దంపతులు రూ.1.16 లక్షలు విరాళం ఇవ్వగా, దాతలకు స్వామివారి చిత్రపటం అందిం చారు. ఏపీపీఎస్సీ సభ్యులు ఎస్.సలాంబాబు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దాతలకు స్వామివారి దర్శనంతో పాటు పండితుల వేద ఆశీర్వచనం అందించి స్వామి వారి చిత్రపటం అందించారు.

**ఇస్కాన్ భక్తుల సందడి:** వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీహరిభక్త హనుమాన్ ప్రభూజీ ఆధ్వర్యంలో వందలాది మంది ఇస్కాన్ భక్తులు సంకీర్తనలు చేశా రు. ఒంగోలు ఇస్కాన్ బృందం ఆధ్వర్యంలో హరే రామ కీర్తనలు అలరించాయి.



వాడపల్లి ఆలయంలో హరేరామ సంకీర్తనలు చేస్తున్న ఇస్కాన్ బృందం

## కరాటే పోటీల్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

రావులపాలెం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కరాటే పోటీల్లో రావులపాలెం సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కాకినాడలో జరిగిన ద్రోణా బాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో జరిపిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు కరాటే కోచ్ టి.వెంకటలక్ష్మి తెలిపారు. వారిని పలువురు అభినందించారు.



కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన దృశ్యం

## మనుధర్మశాస్త్రం ప్రతులు దహనం

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మెయిన్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నాయకులు మనుధర్మశాస్త్ర ప్రతులు దహనం చేశారు. పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంటపల్లి భీమశంకరం తదితరులు పాల్గొన్నారు. ప్రజలు మతోన్మాదం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు అంబటి కృష్ణ, ఐఎఫ్‌టియు నాయకులు చింత రాజారెడ్డి, వీర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ప్రతులను దహనం చేస్తున్న దృశ్యం

## సాయిప్రసాద్‌కు పలువురు పరామర్శ

ద్రాక్షారామ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మాతృ వియోగంతో బాధపడుతున్న మున్సిపల్ చీఫ్‌విప్, న్యాయవాది వాడ్రేవు సాయిప్రసాద్‌ను బుధవారం రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో గాంధంశెట్టి శ్రీధర్, పెంటపాటి శ్రీను, పోతంశెట్టి కృష్ణ, నల్ల దుర్గారావు, సినీ నిర్మాత ఊజూరి వీర్రాజు, చందమామ వాసు, న్యాయవాదులు మల్లిడి హరినాధరెడ్డి, జయశంకర్, బులుసు వెంకటేశ్వరరావు, వై.దుర్గాప్రసాద్, వనితాశ్రీ చాంబర్ అధ్యక్షుడు చంటిరెడ్డి తదితరులు సాయిప్రసాద్ కుటుంబ సభ్యులను పరామ ర్శించి తమ సానుభూతి తెలిపారు.



సాయిప్రసాద్‌ను పరామర్శిస్తున్న రాజ్యసభ సభ్యుడు సుభాష్ చంద్రబోస్

## ముగిసిన అఖండ కాలభైరవ హోమం

అమలాపురం టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): శ్రీగౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో కాలభైరావాష్టమిని పురస్కరించుకుని అమలాపురం విద్యుత్ నగర్‌లోని ఆదిశేషా నిలయంలో ప్రారంభించిన అఖండ కాలభైరవ హోమం బుధవారం మహాపూర్ణాహుతితో ముగిసింది. యజ్ఞకర్తలుగా రవణం నరేంద్రకుమార్-నాగకృష్ణవేణి దంపతులు పాల్గొనగా 170గంటల పాటు నిర్విరామంగా తంత్రోక్త శ్రీధూమ్ర వారాహి సహిత కాలభైరవ అఖండ హోమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. వందలాది గుమ్మడికాయలతో, వేలాది కొబ్బరికాయలతో హోమం జరిపించారు. సర్వదేవతా, కలశ, అఖండ దీప ఉద్వాసనలు, డాగ్‌స్టార్ అవనతంతో పూజా కార్యక్రమాలు ముగిశాయి. అక్షయపాత్ర సభ్యులు తూము దొరబాబు, రమేష్, దుర్గ, ప్రసాద్, కుమారి, శ్రీదేవి, మణి, జ్యోతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద ట్రస్టుకు రూ.10,116 విరాళం

అయినవిల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలుకు చెందిన ఎం.శ్రీనివాస్-పద్మావతి దంపతులు బుధవారం అయినవిల్లి శ్రీసిద్ధివినాయకుడిని దర్శించుకున్నారు. అన్నప్రసాదట్రస్టుకు రూ.10,116 విరాళం అందించారు.ప్రధానార్చకులు దాతకుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం అందజేసి శేషవస్త్రంతోసత్కరించి స్వామి వారి చిత్రపతం అందజేశారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

### టీమ్ చాంపియన్‌షిప్‌ను దక్కించుకున్న క్రీడాకారులు

అమలాపురం టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కృష్ణలంకలో జరిగిన అండర్-17 పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో అమలాపురం హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్‌లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు ప్రతిభ చాటి పతకాలు సాధించారు. పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి టీమ్ చాంపియన్ షిప్‌ను దక్కించుకున్నారని జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈపోటీల్లో ఇందుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 59కిలోల విభాగంలో జె.జితేంద్రదొర ప్రథమస్థానం, 66కిలోల విభాగంలో వి.సోమశేఖర్, 74కిలోల విభాగంలో కె.నాని ద్వితీయస్థానాలు, 52కిలోలవిభాగంలో బి.సింధు తృతీయస్థానం సాధించి పతకాలు దక్కించుకున్నారు. జిల్లా జట్టుకు కోచ్‌గా ఎం.వీరేంద్ర, మేనేజర్‌గా బి.బుజ్జి వ్యవహరించారు. బుధవారం అమలాపురం హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్‌లో పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లాశాఖ కోశాధికారి దొమ్మేటి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సభలో క్రీడాకారులను అభినందించి సత్కరించారు. ఎంపీ.సముద్రం, ఆకుల శివ, చీకట్ల సత్యనారాయణమూర్తి, వాకపల్లి దొరబాబు, వెంకట్, చందు, జయప్రకాష్, బాబి పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

## మండల పరిషత్ సమావేశం వాయిదా

కె.గంగవరం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): నేడు జరగాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్టు ఎంపీడీవో ఎస్.శ్రీనివాస్ తెలిపారు. గురువారం సమావేశం ఏర్పాటు చేసినట్టు అన్ని శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించారు. అనివార్య కారణాల వల్ల ఈ సమావేశం వాయిదా వేస్తున్నామని తెలిపారు.

## స్మార్ట్‌మీటర్లు వచ్చేశాయి

**• మొదటి దశలో వ్యాపార సంస్థలు • బిల్లు కట్టకపోతే కరెంట్ కట్**

ఆలమూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ ఆధునీకరణవైపు వడివడిగా పరుగులు తీస్తోంది. కొన్నేళ్లుగా వీటిని తీసుకురావాలనే ఆలోచనలో భాగంగా ఎట్టకేలకు విద్యుత్ స్మార్ట్‌మీటర్లను రంగంలోకి దించారు. వీటిని మొదటి దశలో వ్యాపార సంస్థలు, షాపులు, దేవాలయాలకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఇవి గత మీటర్ల మాదిరిగా పనిచేస్తాయి. నెలవారీగా బిల్లులను చెల్లించాల్సి ఉంటుంది. నెల పూర్తి కాగానే మీటర్ రీడింగ్ తీయకుండానే ఆ నెలలో వాడిన విద్యుత్ బిల్లు మీటరుకు లింక్ చేసుకున్న సెల్ నెంబరుకు మెసేజ్ వస్తుంది. దాని ఆధారంగా బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. వీటి కంట్రోల్ మాత్రం విద్యుత్‌శాఖ ఆధీనంలో ఉంటుంది కాబట్టి బిల్లు చెల్లించకపోతే తక్షణం కరెంట్ సరఫరా నిలుపుదల చేస్తారు. ఇది విజయవంతం అయితే సెల్‌ఫోన్ మాదిరిగా ముందునే రీచార్జ్ చేయించుకోవాలసి వస్తుంది. అంటే...మనం చేసుకున్న రీచార్జ్‌ను బట్టి విద్యుత్ వాడకం చేసుకునే అవకాశం ఉంటుంది. తదుపరి గృహాలకు స్మార్ట్‌మీటర్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే ఆలమూరు మండలంలో వ్యాపార సంస్థలు, దుకాణాలు, దేవాలయాలకు స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేశారు.



వ్యాపార సముదాయాలకు ఏర్పాటు చేసిన స్మార్ట్ కరెంటు మీటరు



ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్లో బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



కె.గంగవరంలోని దీవెన గ్రౌండ్‌లో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం



రాయవరం మండలం పసలపూడిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆలమూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రార్థనలు, భక్తిగీతాలు ఆలపించారు. పలు చర్చిలలో కేక్‌లు కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు గ్రామాల్లో ర్యాలీగా క్రీస్తు గీతాలను ఆలపిస్తూ ప్రార్థనలు జరిపారు.

**కె.గంగవరం:** మండలంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కె.గంగవరంలోని దీవెన గ్రౌండ్‌లోని చర్చిలో పాస్టర్ జలాది జకారియా ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

**కపిలేశ్వరపురం:** అంగర, కపిలేశ్వరపురం, మాచర, టేకి, వెదురుమూడి, నల్లూరు, వల్లూరు, తదితర గ్రామాల్లోని చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కపిలేశ్వరపురంలో అపోస్తలిక్ చర్చి నిర్వాహకుడు ఏసురత్నం ఆధ్వర్యంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో పలువురు వక్తలు క్రీస్తు సందేశాలను తెలిపారు.

**రాయవరం:** క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా జరిపారు. మండలంలోని పసలపూడి కళానగర్‌లో యేసు కరుణాలయం యూత్ ఆధ్వర్యంలో పాస్టర్ చిర్రా దీవెన కుమార్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో బైబిల్ సందేశాలను తెలిపారు. మాజీ జడ్పీటీసీ కర్రి వెంకటరెడ్డి మాట్లాడారు. అనంతరం కేక్ కట్‌చేసి వేడుకలు జరిపారు. కార్యక్రమంలో చైతన్య రాజబాబు, సంఘ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. కూర్మాపురం సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మండలంలోని 12 గ్రామాల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచే చర్చిల్లో క్రిస్మస్ విశిష్టత, ఏసుక్రీస్తు సందేశాలను వక్తలు తెలిపారు.

**ఆత్రేయపురం:** మండలంలోని 17 గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. విద్యుద్దీపాలతో చర్చిలను అందంగా అలంకరిం చారు. క్రిస్మస్ తాత వేషధారణ అలరించాయి. చర్చిలలో వక్తలు క్రీస్తు సందేశాన్ని వినిపించగా, గీతాలాపనలు ఆకట్టుకున్నాయి.

**ద్రాక్షారామ:** రామచంద్రపురం మండలంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ద్రాక్షారామ ఆర్‌సీఎం చర్చిలో అర్ధరాత్రి వరకు క్రిస్మస్ ప్రార్థనలు జరిపారు. రెవరెండ్ ఫాదర్ జోసఫ్ ప్రభాకర్, విమల్‌రాజు క్రిస్మస్ సందేశం అందిం చారు. యానాం సెంటర్‌లో సీబీఎం చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు జరిగాయి. మండలంలో పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు.



రామచంద్రపురం యేసు ప్రేమాలయంలో క్రిస్మస్ ప్రార్థనలు



కొత్తపేటలో కేక్ కట్ చేస్తున్న చర్చి ఫాదర్లు తదితరులు

**రామచంద్రపురం పట్టణంలో:** రామచంద్రపురం పట్టణంలో యేసు ప్రేమాలయంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో క్రైస్తవులు క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. రెవరెండ్ పాస్టర్ ఎం.రాజకుమార్ క్రిస్మస్ సందేశం అందించారు. చింతపల్లి సూరన్ననగర్‌లో టౌన్ బాప్టిస్టు చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. కాకినాడ రోడ్డులో ఆర్‌సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరిపారు. మంగళవారం రాత్రి నుంచి క్రిస్మస్ ప్రార్థనలు జరిగాయి. పట్టణంలో పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు జరిపారు.



మండపేట మండలం తాపేశ్వరంలో క్రిస్మస్ వేడుకల్లో సందేశం ఇస్తున్న దృశ్యం

**కొత్తపేట:** మండలంలోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు జరిపారు. డివైన్ చర్చి వర్షిప్ సెంటర్ లో పాస్టర్ ఎం.ఏసువరప్రసాద్, ఎం.వడ్డియ్యస్వర్గన్‌లు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కొవ్వొత్తు లను వెలిగించి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరిపారు. వక్తలు ఏసు జనన మరణాలను తెలి పారు. ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

**రావులపాలెం:** మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిపారు. రావులపాలెం మండలంలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ సందర్భంగా పలు వేషధారణలు ఆకట్టు కున్నాయి. ఆయా చర్చిలలో కేక్‌లు కట్ చేశారు. పాస్టర్లు బైబిల్ విశిష్టత తెలిపారు.

**మండపేట:** మండలంలో క్రిస్మస్ వేడుకలను ఆయా చర్చిల్లో ఘనంగా జరిపారు. పట్టణంలో ఆర్‌సీఎం బేతస్త, పెంతెకోస్తు, సెవెంత్ డేతో పాటు తాపేశ్వరంలో వున్న చర్చిలలో ప్రత్యేక క్రిస్మస్ ప్రార్థనలు జరిపారు. తాపేశ్వరంలో దైవజనులు డెనియెల్‌పాల్ క్రిస్మస్ ప్రార్థనలు జరిపి పేదలకు దుస్తులు అందించారు. కేశవరం, తాపేశ్వరం, ఏడిద, మారేడుబాక, వై.సీతానగరం, మెర్నిపాడు, ఇప్పన పాడు తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు జరిపారు.





ద్వారపూడిలో వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న బీజేపీ శ్రేణులు. పక్క చిత్రంలో కొత్తపేటలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్యానందం తదితరులు

## వాజ్‌పేయి సేవలు ఎనలేనివి

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలు ఎనలేనివని మంత్రి సుభాష్ అన్నారు. బుధవారం భారతరత్న వాజ్‌పేయి శతజయంతి పురస్కరించుకుని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాయవరం మండలం లొల్లలో మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

**బీజేపీ ఆధ్వర్యంలో:** మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని బుధవారం బీజేపీ కార్యాలయంలో జరిపారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేశవ రాఘువేంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు కొట్టువాడ హరిబాబు, సలాది సతీష్‌నాయుడు, కులపాకుల వెంకటరమణ, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, ఆర్ఎస్ఎస్ హనుమంతు తదితరులు వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పి.సురేష్, జనసేన నాయకుడు డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కె.గంగవరం:** మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం అని భారతీయ జనతా పార్టీ అనకాపల్లి ఇన్‌చార్జ్ కర్రి చిట్టిబాబు అన్నారు. బుధవారం వాజ్‌పేయి జయంతిని కోటి పల్లిలో జరిపారు. వాజ్‌పేయి చిత్రపటానికి పలు వురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చిట్టిబాబు మాట్లాడారు. ఏలూ రుకు చెందిన తపన ఫౌండేషన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి సౌజన్యంతో పంచా యతీ పారిశుధ్య సిబ్బందికి, ఆశవర్కర్‌లకు రగ్గులు, దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయ కులు సలాది శేఖర్, ఆకేటి శ్రీకృష్ణ, పసుమర్తి శ్రీరామ్, మణికంఠ, పెంటపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

**రాయవరం:** భారత మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా మండలంలోని లొల్ల గ్రామంలో బుధవారం బీజేపీ నాయకులు జయంతి కార్యక్రమం జరిపారు. తొలుత వాజ్‌పేయి చిత్రపటానికి పలువురు నివాళుల ర్పించారు. కార్యక్రమంలో లొల్ల సర్పంచ్ చాట్రాతి జానకి, బీజేపీ నాయకులు చింతా తమ్మిరెడ్డి, చిరట్ల సుబ్బారావు, నరాల రాంబాబు, నిమ్మకాయల సాయిరాం ప్రసాద్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అంగర జనార్ధన్, కరుటూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపేట:** మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతిని బీజేపీ నాయకులు సంపత కనకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం పాల్గొని వాజ్ పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాలాటి మాధవస్వామి, తొగరు ఆంజనేయులు, కోటిపల్లి సుబ్రహ్మణ్యం, భమిడిపాటి లక్ష్మినారాయణ, అరిగెల రమేష్, చోడపనీడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ద్రాక్షారామలో వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్

**మండపేట:** దేశ మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని మండపేటతోపాటు ద్వారపూడిలో బుధవారం బీజేపీ శ్రేణులు జరిపారు. ద్వారపూడిలో బీజేపీ యువ నాయకుడు కంకటాల మురళీకృష్ణ వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా వాజ్‌పేయి చేసిన సేవలను వారు కొనియాడారు. దేశాభివృద్ధిలో వాజ్‌పేయి చేరగని ముద్ర వేశారని ఆయన అన్నారు. కార్యక్రమంలో అమ్మన్న, ముత్యం, మణికంఠసాయి, నీలా సత్యనారాయణ, సూర్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కోటిపల్లిలో వాజ్‌పేయి జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

## రేపు మినీ జాబ్‌మేళా

అమలాపురంటౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల27న స్థానిక నల్లవంతెన దిగువన ఉన్న మిరియం కళాశాలలో మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ నల్లా తమ్మేశ్వరరావు తెలిపారు. పదినుంచి ఇంటర్, డిగ్రీ, బీటెక్‌చదివిన నిరుద్యోగ అభ్యర్థులు తమ బయోడేటా, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో, విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. వివరాలకు సెల్ 93808 08275లో సంప్రదించాలన్నారు.

## సర్పంచ్‌పై కేసు నమోదు

ద్రాక్షారామ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్‌కుమారి, ఆమె భర్త రవికుమార్‌పై ద్రాక్షారామ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వెంకటాయపాలెం గ్రామ సచివాలయం సమీపంలో ఆడిటోరియం స్థలంలో బీసీ సామాజిక భవనం నిర్మాణం చేపట్టారు. 2019-20లో రూ.50 లక్షలు మంజూరు చేశారు. రెండవ దశలో కూడా నిధులు మంజూరు కాగా, భవన నిర్మాణం పూర్తి కావచ్చింది. దీని నిర్మాణానికి కాంట్రాక్టు పనులు రెండవసారి పట్టాభి రమణ నిర్వహిస్తున్నారు. రెండు నెలల క్రితం కాంట్రాక్టరు వద్ద సర్పంచ్‌తోపాటు, ఆమె భర్త బలవంతంగా తాళాలు తీసుకున్నారు. ఈనెల 24న కాంట్రాక్టరు భవనం వద్ద డెకరేషన్ పనులు జరుగుతుండటం గమనించారు. భవనం పూర్తి చేయకుండానే సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారని పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి కాంట్రాక్టర్ తీసుకువెళ్లారు. దీంతో పంచాయతీరాజ్ ఏఈ దాసరి ఏసురత్నం ద్రాక్షారామ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎం.లక్ష్మణ్ మంగళవారం అర్ధరాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుంచి పీఠంలో పవిత్రోత్సవాలు

రాయవరం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠంలో నేటి నుంచి మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్టు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు తెలిపారు. బుధవారం వెదురుపాకలో ఆయన మాట్లాడుతూ పవిత్రోత్సవాలను పురస్కరించుకుని వైఖానస పండితులతో హోమాలు, అమ్మవారికి అర్చనలు నిర్వహించనున్నట్టు తెలిపారు.



వరాహ అవతారంలో దర్శనమిచ్చిన వేంకటేశ్వరస్వామివారు

## వరాహ అవతారంలో వేంకటేశ్వరస్వామి

రాయవరం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దశావతార ఉత్సవాలను పురస్కరించుకుని రాయవరం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వరాహ అవతారంలో పూజలందుకున్నారు. భక్త సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ అర్చకుడు స్వామివారికి వెండి పుష్పాలతో అర్చనలు, నీరాజన మంత్ర పుష్పాలు, మహానివేదన జరిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు అంగరబాబు, పెద్దింటి కృష్ణామాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కోటిపల్లిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

## చురుగ్గా టీడీపీ సభ్యత్వ నమోదు

కె.గంగవరం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చురుగ్గా సాగుతోంది. పార్టీ యూనిట్ ఇన్‌చార్జ్ వెంటూరు వీర్రాఘవులు చౌదరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు సభ్యత్వాలు అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గొడవర్తి రామకృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## నీట్, జేఈఈలపై అవగాహన సదస్సు

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మోడరన్ విద్యా సంస్థలో నీట్, జేఈఈలపై బుధవారం తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యా సంస్థల అధినేత లీసస్ జీవీ రావు మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా నీట్, జేఈఈ షెడ్యూల్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఐకాన్ అకాడమీ సౌజన్యంతో పటిష్ఠ ప్రణాళికతో బోధన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ రాజేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.